నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 254 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 3 మంగళవారం,డిసెంబర్,2024 | పేజీలు : 4+ | ₹3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## మరికల్ మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు

**ఆరోపణలు చేయడం మానుకోవాలి**

**నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య మోహన్ రెడ్డి**



నారాయణపేట,డిసెంబర్ 2,( నగర నిజం): నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు అయిందని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కే సూర్య మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నారాయణపేట మండలంలోని లింగంపల్లి గ్రామానికి మంజూరు అయిందని ఆయన గుర్తు చేశారు. లింగంపల్లి గ్రామంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు 25 ఎకరాల భూమి కేటాయించడంజరిగిందని గుర్తు చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కస్తూరిబా గురుకుల పాఠశాలకు మరికల్ మండల కేంద్రంలో ఐదు ఎకరాల భూమి కూడా చూపించలేని టిఆర్ఎస్ పార్టీ నాయకులపై విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను చూసి ఓర్వలేకపోతున్నారని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై లేనిపోని ఆరోపణలు చేస్తే ఖబర్దార్ అని విమర్శించారు. ఈ విలేకరుల సమావేశంలో మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలగొంది వీరన్న, మరికల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరీష్ కుమార్, మండల నాయకులు రామన్ గౌడు, నాయకులు చెన్నయ్య, ట్రైసన్ రాఘవేంద్ర, గుప నర్సింలు, రామకృష్ణారెడ్డి, రామకృష్ణ,మంగలి రఘు, గజ్జలమ్మ గడ్డ మడ్డి రాజు, పి రాఘవేంద్ర, పెంట మీద సత్తన్న, కటికే కాజా, గురువయ్య గౌడు,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి జాతర ఉత్సవాలు



నారాయణపేట,డిసెంబర్ 2 (నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని ఎమ్మెనో ని పల్లి గ్రామంలో సోమవారం శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర జాతర ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వామివారి పల్లకి సేవ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీ సత్య సాయి భక్తులు శ్రీ అయ్యప్ప స్వామి భక్తులు నగర సంకీర్తన కార్యక్రమాన్ని యమ్నోన్ పల్లి గ్రామంలో కాశీనాథ్ రెడ్డిఆధ్వర్యంలో పూజా కార్యక్రమాన్ని దేవాలయం పూజారి ప్రభాకరయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## మధ్యాహ్న భోజనం పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి

**నారాయణపేట జిల్లా నాయకులు పి వెంకటేష్**



నారాయణపేట,డిసెంబర్ 2, (నగర నిజం):ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్ లో ఉన్న మధ్యాహ్న భోజనం బిల్లులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని సిపిఐ జిల్లా నాయకులు వెంకటేష్ కోరారు. సోమవారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని తిలేరు గ్రామంలో ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ధ్యాన భోజనం పథకం ను పరిశీలించారు.ప్రభుత్వ పాఠశాలలో వంట సామాగ్రిని రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా అందించాలన్నారు. గతంలో పనిచేసిన మధ్యాహ్న భోజనం కార్మికులకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేందుకు సహకరించాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ పాఠశాల, మధ్యాహ్న భోజనం సిబ్బంది శివలీల, జ్యోతి,లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవత జాతర ఉత్సవాలు



నారాయణపేట,డిసెంబర్ 2,( నగర నిజం):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని తిలేరు గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవత జాతర మహోత్సవాలు బుధవారం నుండిప్రారంభం కానున్నాయి.జాతర ఉత్సవాలకు పెద్ద చింతకుంట, పల్లె గడ్డ, మరికల్, ఎలిగండ్ల, ధన్వాడ, గున్మకుల,, కన్మనూరు తదితర గ్రామాల నుండి భక్తులు ప్రజలు భారీ ఎత్తున హాజరుకానున్నారు.

## పేట జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్**

**ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగ కార్యక్రమాలు, సభలు నిషేధం**




నారాయణపేట,డిసెంబర్ 2, ( నగరనిజం):శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఈ నెల రోజుల పాటు “30 పోలీస్ ఆక్ట్” అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల 31 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు, సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమ్మిగుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధం లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పి కోరారు.

## జిన్నారం ప్రభుత్వ పాఠశాల ఆకస్మిక తనిఖీ

**మరికల్ మండల తాసిల్దార్ మహమ్మద్ జమీల్**



నారాయణపేట,డిసెంబర్ 2,( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని జిన్నారం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సోమవారం మరికల్ మండల తాసిల్దార్ మహమ్మద్ జమీల్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు.పాఠశాలలో గల మధ్యాహ్న భోజనం పథకమును ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజనం సామాగ్రి బియ్యంకూరగాయలను ఆయన పరిశీలించారు. సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం నాణ్యతగా చేపట్టాలన్నారు. చర్యలు తీసుకుంటామనిఆయన హెచ్చరించారు.

## మాజీ వార్డ్ నెంబర్ పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమారునికి పుట్టినరోజు అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం





షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 2 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమారుడు రాహుల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అయ్యప్పస్వాములకు శివాలయంలో అన్న ప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మదారం నర్సింలు గౌడ్, కొత్తూరు మాజీ ఎంపీటీసీ నాగరాజు చారి, కొండ రెడ్డి విష్ణుమూర్తి, వీరమోని శ్రీను, ఈదులపల్లి నరసింహ గౌడ్, వడ్ల విట్టల్ చారి, కిరణ్ గుప్తా, ఎయిర్టెల్ మల్లేష్, ఎలక్ట్రిషన్ బాలు గౌడ్, ఫోటోగ్రాఫర్ గోపాల్ నాయక్, మాదారం ఉమేష్ గౌడ్, చేతన్ గౌడ్, భక్తులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలు

**భవద్గీత కంఠస్థ పోటీల్లో ప్రతిభ కనబరిచిన తపోవన్ పాఠశాల విద్యార్థులు**

**విద్యార్థులకు అభినందనలు తెలియజేసిన తపోవన్ పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటీ నిరంజన్ రెడ్డి**






డిసెంబర్ 02,(నగరనిజం ప్రతినిధి)విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలు ఆదివారం జిల్లా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రజ్ఞా ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది.ఈ పోటీలలో శిశు స్థాయిలో దేవరకద్ర తపోవన్ పాఠశాలకు చెందిన సృజన తృతీయ స్థానంలో బహుమతి సాధించింది.ప్రాథమిక స్థాయిలో తపోవన్ పాఠశాలకు చెందిన కుమార్ ప్రథమ స్థానంలో, రేవంత్ రెడ్డి తృతీయ స్థాయిలో గెలుపొందారు.మాధ్యమిక స్థాయిలో తపోవన్ పాఠశాలకు చెందిన సాయి శ్రావణి ప్రథమ స్థానంలో,స్నిగ్ధ తృతీయ స్థాయిలో గెలుపొందారు.జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన కుమార్, సాయి శ్రావణి డిసెంబర్ నెల 8వ తేదీన హైదారాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడం జరిగింది.అందుకు గాను విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్ రెడ్డి అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య నర్సింహులు,అమీర్,అమర్నాథ్, అనురాధ,ఉమ,అపర్ణ,సబీహా, పావని,కల్యాణి,స్వప్న,శిరీష, భార్గవి,గౌతమి,కరిష్మా,రీతు, కనీస్,స్వర్ణలత, మౌనిక పాల్గొన్నారు.



# నందిగామ మండల ఎమ్మార్వో ఆఫీస్ కొరకు స్థలం పరిశీలన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 2 నగర నిజం నందిగామ మండల కేంద్రంలో నూతనంగా ఎమ్మార్వో ఆఫీస్ ఏర్పాటు కొరకు స్థల పరిశీలించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహ యాదవ్, కొమ్ము కృష్ణ,కుమారస్వామి గౌడ్, చంద్రపాల్, మండల ఎమ్మార్వో రాజేశ్వర్, జిల్లెల్ల బాల్రెడ్డి, రంగాపూర్ మాజీ ఎంపిటిసి నవపేట్ రవీందర్ గౌడ్, బండోని గూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించండి

**లెప్రసీ సర్వే డబ్బులను వెంటనే విడుదల చేయాలి**
**సమస్యలను పరిష్కరించాలని జిల్లా వైద్యాధికారికి వినతి అందించిన ఆశాలు**
**ఆశాలపై అధికారుల వేధింపులు ఆపాలి**
**బిఆర్టియు జిల్లా అధ్యక్షులు టైగర్ భూమోల్ల కృష్ణయ్య**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 2 నగర నిజం :జిల్లాలో ఆశా కార్యకర్తలకు మూడు సంవత్సరాలుగా రావాల్సిన లెప్రసీ సర్వే డబ్బులు వెంటనే విడుదల చేయాలని, ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని, బి .ఆర్ .టి .యు. వికారాబాద్ జిల్లా అధ్యక్షులు టైగర్ భూమోల్ల కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఆశా కార్యకర్త లకు రావలసిన మూడు సంవత్సరాల లెప్రసి సర్వే పెండింగ్ డబ్బులను వెంటనే విడుదల చేయాలనీ, ఆశల పై మెడికల్ ఆఫీసర్ లా వేధింపులు ఆపాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లాలోని ప్రతి పి హెచ్ సి నుండి యునియన్ నాయకులను తీసుకొని బి ఆర్ టి యు ,జిల్లా అధ్యక్షులు టైగర్ భూమోల్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో తెలంగాణ గ్రామీణ ఆరోగ్య ఆశ కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు,మంజుల, ప్రధాన కార్యదర్శి కవిత గార్లతో కలిసి వికారాబాద్ డిఎం అండ్ హెచ్ ఓ వెంకట రావణను కలిసి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిఎం అండ్ హెచ్ ఓ,వెంకటరమణ, మరియు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ సాయిబాబా, లెప్రసీ జిల్లా అధికారి రవీందర్ గార్లను కలిసి ఆశ కార్యకర్తల సమస్యలపై చర్చించడం జరిగింది.ఇందుకు సానుకూలంగా స్పందించిన జిల్లా అధికారులు ప్రస్తుతం 50% అమౌంట్ ని వేస్తామని త్వరలోనే మిగిలిన 50% అమౌంట్ ని ఆశ ,అకౌంట్లో వేస్తామని హామీ ఇవ్వడం జరిగింది, జిల్లాలో ఆశాలపై వేధింపులు జరగకుండా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. జిల్లాలో లెప్రసీ సర్వే ని చేయాలని ఆశలకు రావాల్సిన ప్రతి పైసాన్ని అందజేస్తామని హామి ఇవ్వడం జరిగింది. డబ్బులు ఇస్తే సర్వేను వెంటనే ప్రారంభిస్తామని లేనిచో సర్వేని నిలిపివేస్తామని ఈ సందర్భంగా అధికారులకు కరాకండిగా యూనియన్ నాయకులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ ఆరోగ్య ఆశ కార్యకర్తల సంఘం (బి.ఆర్.టి.యు అనుబంధం) జిల్లా అధ్యక్షురాలు మంజుల ప్రధాన కార్యదర్శి కవిత మరియు ఆశ యూనియన్ నాయకులు, అనిత, సునిత,జమున, అనసూయ, అమృత, శ్రవాని, కిస్తమ్మ, ఇందిరా, అనుష, చంద్రకళ, విజయలక్ష్మి, జ్యోతి, మంగ, శశికళ, రాధిక కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహా పుణ్యం

**అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన లింగారం సురేష్ గౌడ్**



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 2 నగర నిజం నందిగామ మండల పరిధిలోని అయ్యప్ప టెంపుల్ ఆలయంలో ఎస్ బి పల్లి కాంగ్రెస్ సీనియర్ నేత లింగారం సురేష్ గౌడ్ అయ్యప్పస్వాములకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లింగారం సురేష్ గౌడ్ మాట్లాడుతూ...41 రోజులు దీక్షలో ఉన్న స్వాములకు ఈరోజు నా వంతుగా వారికి భిక్షను ఏర్పాటు చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.పరమ పవిత్రమైన అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు భిక్ష (భోజనం) ను ప్రతి యేడు ఏర్పాటు చెయ్యడం ద్వారా మనస్సు ప్రశాంతంగా ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంబటి ప్రభాకర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్లేష్, శ్రీనివాస్,కడల శ్రీశైలం, గోవర్ధన్ స్వామి,యేశమోని యాదయ్య స్వామి,హరికృష్ణ స్వామి, గూడూరు ప్రభాకర్ స్వామి,రాజేష్, బి మల్లేష్ గౌడ్, చింతకింది నరసింహ గౌడ్, చించేటి కృష్ణ గౌడ్, కోర్ర రవి నాయక్, రాజు, కాట్న శ్రీనివాస్, శ్రీరాములు, సతీష్ గౌడ్, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# ఎస్సై ఉద్యోగాన్ని సాధించిన రఘుకు ఘన సన్మానం

**కోచ్ అథ్లెట్ గిరిని అభినందించిన నాయకులు**



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 2 నగర నిజం షాద్నగర్ యువ సైనిక్ డిఫెన్స్ అకాడమీ కోచ్ అథ్లెట్ గిరి ఆధ్వర్యంలో శిక్షణ పొంది ఎస్సై ఉద్యోగాన్ని సాధించిన రఘును పట్టణంలోని మినీ స్టేడియం వద్ద ముదిరాజ్ సంఘం నాయకులు, క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. పట్టుదల క్రమశిక్షణతో తామనుకున్న లక్ష్యాన్ని సాధించే విధంగా కష్టపడితే ఏదైనా సాధించవచ్చు అని, అందుకు నిదర్శనం ఎస్సై ఉద్యోగాన్ని సాధించిన రఘునేనని అన్నారు. కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఎస్సై ఉద్యోగాన్ని సాధించిన రఘును, శిక్షణ ఇచ్చిన కోచ్ అథ్లెట్ గిరిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్సై రఘుతో పాటు ఆయన సోదరుడు నమస్తే తెలంగాణ జర్నలిస్టు కృష్ణను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అంచ రాములు, బాల్ రాజ్, చెట్ల వెంకటేష్, శ్రీధర్ వర్మ, మన్నె రవి,మంగ మధు, హరీష్, మల్లేష్, కిరణ్, అనిల్, శ్రావణ్, సురేష్,సతీష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# చిన్మోయ్ కృష్ణ దాసుని విడుదల చేయాలి

**బంగ్లాదేశ్ లో హిందువులకు రక్షణ కల్పించాలి**
**హిందూ జన జాగృతి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అధికారికి వినతి పత్రం**





షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 2 నగర నిజం ఇస్కాన్కు చెందిన చిన్మోయ్ కృష్ణదాస్ ను అన్యాయంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ హిందూజనజాగృతి సమితి నిరసన తెలిపింది. చిన్మోయ్ కృష్ణదాస్ విడుదల చేయాలని డిమాండ్ చేసింది. అలాగే బంగ్లాదేశ్ హిందువుల భద్రత కోసం భారతదేశ ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని హిందూ జనజాగృతి సమితి రంగారెడ్డి జిల్లా అధికారికి వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్లో హిందూ మైనారిటీల రక్షణ కోసం చట్టబద్ధంగా ఉద్యమిస్తున్న ఇస్కాన్ స్వామి చిన్మోయ్ కృష్ణదాస్ బ్రహ్మచారిని దేశద్రోహం ఆరోపణలపై అన్యాయంగా అరెస్టు చేశారని విమర్శించారు. ఈ అరెస్టు హిందూ మైనారిటీల హక్కులను అణిచివేసే మరో ప్రయత్నమని దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాని చెప్పారు .స్వామి చిన్మోయ్ కృష్ణదాస్ బ్రహ్మచారిని బేషరతుగా విడుదల చేసేందుకు భారత ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని కొరారు.హిందూ మైనారిటీలను రక్షించేందుకు బంగ్లాదేశ్ ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయాలని హిందూ జనజాగృతి సమితి డిమాండ్ చేసింది. దీనికి సంబంధించి మెమోరాండం ను రంగారెడ్డి జిల్లాధికారికి సమర్పించారు . బంగ్లాదేశ్లోని హిందూ సమాజం కొన్ని దశాబ్దాలుగా మతపరమైన దౌర్జన్యాలు, దేవాలయాలపై దాడులు, మహిళలపై అఘాయిత్యాలు మరియు ఆస్తుల దోపిడీని ఎదుర్కొంటోందన్నారు. భారత ప్రభుత్వం బాంగ్లాదేశ్ ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల జంగయ్య, మంగలి చంద్రమౌళి, సోలిపేట్ శేఖర్ గౌడ్, గోస్తి రవి, మారేపల్లి ఆంజనేయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.ద

# మంచి మనసు చాటుకున్న త్రిష దామోదర



నగర నిజం రిపోర్ట్ శ్రీను అందోల్ నియోజకవర్గం రేగోడ్ మండల సింధోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రాజు వాళ్ళ తల్లీ విట్టమ్మ ఆకాల మరణం చెందడం జరిగింది ఈ విషయాన్నీ త్రిషమ్మ కి ముఖీమ్ పటేల్ తెలపడం తో ఆ విషయాన్నీ తెలుసుకున్న వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ,త్రిష దామోదర తన వంతుగా అంతక్రియలకు 15000 వేల రూపాయిలు గ్రామా పెద్దల మరియు కార్యకర్తల చేతుల మీదుగా ఆర్థిక సహాయన్నీ అందిచడం జరిగింది పేద కుటుంబానికి అండగా నిలిచినా త్రిష దామోదర గారికి గ్రామస్తుల తరుపున కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు విషయం తెలుసుకొని త్రిష దామోదరకి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చిన ముఖీమ్ పటేల్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాబు పటేల్ డిషెప్ సుభాష్ నర్సింలుసుందర్ పాల్గొనడం జరిగింది.



**నగర నిజం రిపోర్ట్ శ్రీను మునిపల్లి మండలం లోని కంకోల్ గ్రామం శివారు లో PHC సంటర్ కు భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో లిరాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్ రెడ్డి EE రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ రాంరెడ్డి, పటేల్ PSC చెర్మన్ దుర్గయ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖాదీర్ మియా,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగన్న,మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.**

# కొత్తూరు పరిసరాల పరిశుభ్రత ఉంచుకోవాలని కౌన్సిలర్ హేమా దేవేందర్ ముదిరాజ్



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 2 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని 6వ వార్డు కౌన్సిలర్ వీరమోని హేమ దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యకా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ హేమా దేవేందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా విజయోత్సవ సంబరాలు డిసెంబర్ 1 నుండి 9వ తేదీ వరకు కార్యక్రమాలు చేపట్టింది. అందులో భాగంగా ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో శానిటేషన్ కీలక పాత్ర వహిస్తుందని గుర్తుచేశారు. కౌన్సిలర్ హేమా దేవేందర్ ముదిరాజ్ మున్సిపల్ సిబ్బంది స్థానిక ప్రజల తో కలిసి ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వీరమోని నరసింహ, శేషగిరిరావు, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ నరసింహ, సూపర్వైజర్ ఆంజనేయులు, కృష్ణయ్య, విజయ్, రఘు, మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి చలో కాలెక్టరేట్




కొల్లాపూర్ డిసెంబర్ 2 (నగర నిజం ప్రతినిధిని ఎర్రం నాగేంద్రం) కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పాన్ గల్ మండలంలోని రేమద్దుల హైస్కూల్ బిల్డింగ్ నిర్మాణానికై వనపర్తి జిల్లా కేంద్రానికి ప్రారంభమైన పాదయాత్ర. ఈ సోమవారం మధ్యాహ్నం వనపర్తి జిల్లా కలెక్టరేట్ కు చేరుకోనున్న ఎస్ ఎఫ్ ఐ -డి వై ఎఫ్ ఐ విద్యార్థుల పాదయాత్ర. పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించిన ప్రజాతంత్ర ఉద్యమ నాయకుడు వెంకటయ్య, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు భగత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, డివైఎఫ్ఐ జిల్లా కో- కన్వీనర్ మహేష్. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కుమార్, వెంకటేష్, భరత్ డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కమలాకర్ డివైఎఫ్ఐ నాయకులు భాస్కర్ గౌడ్, ఖాజా, మహేష్, ప్రసాద్, లక్ష్మణ్ ,ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేశవ చంద్ర రామవత్ చిత్రాన్ని గుమ్మడిదల థియేటర్లో మూడు రోజులు ఉచిత ప్రదర్శనను చేసిన చిమ్మల గోవర్ధన్ రెడ్డి

**ప్రత్యేక రాష్ట్రం సాధించడమే లక్ష్యంగా ఉద్యమాన్ని నిర్వహించిన పోరాటయోధుడు**
**తెలంగాణ ప్రజలకు మొదటి ముఖ్యమంత్రిగా సంక్షేమ పాలన**
**రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దిన మహానీయుడు**
**బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్**
**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**
**నియోజకవర్గస్థాయి నాయకులతో కలిసి మూడు రోజుల ఉచిత ప్రదర్శన ప్రారంభం**





పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 2 నగర నిజం ( ప్రతినిధి సాయిరాం )ప్రత్యేక రాష్ట్రం సాధించడమే లక్ష్యంగా ఉద్యమాన్ని నిర్వహించిన పోరాటయోధుడు మొట్టమొదటి తెలంగాణ ముఖ్యమంత్రిగా వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పాలనను అందించిన మహానీయుడు బిఆర్ఎస్ అధినేత తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కొనియాడారు. గుమ్మడిదల మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర సినిమా థియేటర్లో కెసిఆర్ స్ఫూర్తిగా విడుదలైన కెసిఆర్ ( కేశవ చంద్ర రమావత్ ) చిత్రాన్ని సోమవారం నియోజకవర్గ నాయకులతో కలిసి మూడు రోజుల ఉచిత ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రెండు దశాబ్దాల కాలం ఉద్యమాన్ని సాగించి రాష్ట్ర ప్రజలను ఏకతాటిపై తీసుకువచ్చి చావును సైతం లెక్కచేయకుండా ప్రత్యేక రాష్ట్రం సాధించిన పోరాట యోధుడు కెసిఆర్ అని కొనియాడారు. రాష్ట్రం సాధించిన అనంతరం వరుసగా రెండుసార్లు అధికారంలోకి వచ్చి ప్రజలకు సంక్షేమ పాలనను అందించడమే గాక దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. రైతుబంధు రైతు భీమా కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కెసిఆర్ కిట్ వృద్ధులకు వితంతులకు వికలాంగులకు భారీ స్థాయిలో పెన్షన్ ఐదు రూపాయలకే మధ్యాహ్న భోజనం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సన్న బియ్యం భోజనం గ్రామ గ్రామాన సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు క్రీడా ప్రాంగణాలు ప్రభుత్వ భవనాలు ప్రకృతి వనాలు బస్తీ దవఖానలు పల్లె దవఖానలు ఇలా చెప్పుకుంటూ పోతే బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు అనేక రకాల సేవలను సంక్షేమ పథకాలను అందించారని తెలిపారు. అలాంటి వ్యక్తి స్ఫూర్తిగా విడుదలైన కేసీఆర్ చిత్రాన్ని నియోజకవర్గ మండల ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన అభిమానులు వీక్షించవలసిందిగా కోరారు.నియోజకవర్గ స్థాయి నాయకులు ఆదర్శ్ రెడ్డి మెట్టు కుమార్ యాదవ్ కొలాన్ బాల్ రెడ్డి జిన్నారం వెంకటేశం గౌడ్ కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి కుమార్ గౌడ్ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి ఆలేటి శ్రీనివాస్ రెడ్డి హనుమంత్ రెడ్డి నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి మొగులయ్య దేవేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తుపాకుల రాజు రుక్మారెడ్డి శ్రీనివాస్ సత్తయ్య ఆంజనేయులు యాదవ్ సత్యనారాయణ మహిపాల్ రెడ్డి వెంకట్రామిరెడ్డి వాసు దేవ రెడ్డి భాస్కర్ సూర్యనారాయణ యాదగిరి థియేటర్ మేనేజర్ జగ్గారి నర్సింహారెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా డిసెంబర్ 2 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు చొరవచూపి దరఖాస్తుదారులకు న్యాయం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి'లో బాధితుల నుంచి 53 దరఖాస్తులు తీసుకొని దరఖాసుదారుల సమస్యలపై కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి శాఖలో అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. శాఖల వారిగా ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కే సీతారామారావు, దేవ సహాయం, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్ లు యూసుఫ్ అలీ, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



నాగర్ కర్నూల్ డిసెంబర్ 2 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి కాజా నాజిమ్ అలీ అప్సర్ పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతోపాటు నాణ్యమైన భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి కాజా నాజిం అలీ అప్సర్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహంలో ప్రజా పాలన విజయోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచిందని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. కొద్ది రోజులుగా రాష్ట్రంలోని ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు కలుగుతున్న ఇబ్బందులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించే హాస్టల్ వెల్ఫేర్ అధికారులపై చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రభుత్వ హాస్టల్లో ఏ సమస్యలు ఉన్నా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కరించుకునేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తరంగిణి పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థి ప్రవీణ్ మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు పోరాడుతాం:కొమ్ము చెన్న కేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు



వనపర్తి డిసెంబర్ 2 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)గురుకుల విద్యార్థి ప్రవీణ్ మాదిగ మృతిపై సమగ్ర విచారణ జరపాలని ఎమ్మార్పీఎస్ కలెక్టర్ మాట్లాడుతూ ను డిమాండ్ చేసింది. మదనాపురం మండలం కొన్నూరు గ్రామం చెందిన తప్పెట శ్రీనివాసులు రెండవ కుమారుడు ప్రవీణ్ అనే విద్యార్థి మదనాపురం గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న క్రమంలో అనుమానాస్పదంగా మృతి చెందాడని మేము భావిస్తున్నామని, ఆ మృతిపై సరైన విధంగా దర్యాప్తు చేసి మృతికి కారకులైన ప్రతి ఒక్కరిని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై వనపర్తి జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలోమాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వనపర్తి జిల్లా కమిటీ పక్షాన పలు రకాల డిమాండ్లతో వినతి పత్రం జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభికి ఇవ్వడం జరిగింది.ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ అన్ని విధాలుగా ఎమ్మార్పీఎస్ ఇచ్చిన వినతి పత్రం డిమాండ్ కు కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఆ కుటుంబానికి న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న ప్రవీణ్ అనే విద్యార్థి ఉదయం 9:30 గంటలకు అనుమానాస్పందంగా విద్యార్థి చనిపోయాడని పాఠశాల సిబ్బంది విద్యార్థి ఉరిపోసుకుని చనిపోయాడని నిర్ధారించారు. కానీ అట్టి విషయం విద్యార్థి పట్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని తెలియజేస్తున్నాము.విద్యార్థి మృతిపై విచారణ జరిపించి ఈ మృతికి కారకులైన అధికారులను మరియు బాధ్యులను తక్షణమే విధుల నుండి తొలగించాలని డిమాండ్ చేస్తు న్నామన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,విద్యార్థి కుటుంబానికి ఆదుకోవాలని పలు డిమాండ్లు కాలెక్టర్ ముందు ఉంచారు. ప్రభుత్వ తరపున 80 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, తెలంగాణ ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పథకం మరియు ఆరు గ్యారంటీలు పథకాలు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, బాధిత కుటుంబం నిరుపేద కుటుంబం ఎస్సీ మాదిగ అయినందున మూడు ఎకరాల భూమి ఇవ్వాలని,విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ సిబిఐ చేత జరపాలని, మరియు స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని అన్నిరకాలుగా బాధ్యతగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆ సంబంధించిన శాఖ అధికారులు పర్యవేక్షణ ఉండాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త జెఎం మిస్సేక్ మాదిగ, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటర్ సభ్యులు అజ్జపాగ మాసన్న మాదిగ ఎమ్మార్పీఎస్ మదనాపురం మండలం ఇంచార్జ్ దండు శ్రీనివాసులు మాదిగ ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు మొగిలన్న మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులుఎమ్మార్పీఎస్ నాయకులు కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# -ఆరు గ్యారెంటీలు 60 మోసాలు - రాజేంద్రనగర్ లో బీజేపీ చార్జిషీట్

**ఆర్డీవో కార్యాలయం వద్ద ప్రభుత్వం వైఫల్యం పై బీజేపీ ఆందోళన**

**ఆందోళనలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, పార్టీ జిల్లా నేతలు**

**ఆర్డీవోకు చార్జిషీట్ అందజేత**





రాజేంద్రనగర్,డిసెంబర్ 2(నగరనిజం ప్రతినిధి):ఆరు గ్యారెంటీలు... 60 మోసాలతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను వంచిందని భారతీయ జనతా పార్టీ నేతలు మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని గొప్పలు చెప్పిన రేవంత్ రెడ్డి.... తీరా అధికారంలోకి రాగానే ఏడాది గడిచిన ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ రాజేంద్రనగర్ ఆర్డిఓ కు చార్జిషీట్ అందజేశారు. అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం నాడు బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీజేపీ ఆందోళన చేపట్టింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, రంగారెడ్డి జిల్లాకు చెందిన పార్టీ రాష్ట్రస్థాయి నేతలు అంజన్ కుమార్ గౌడ్, వై. శ్రీధర్,మల్లారెడ్డి తదితర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన బీజేపీ నేతలు బొక్క నరసింహారెడ్డి,అంజన్ కుమార్ గౌడ్,బుక్క వేణుగోపాల్, తోకల శ్రీనివాస్ రెడ్డి... రేవంత్ సర్కార్ పై నిప్పులు చెరిగారు. ఏడాది క్రితం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆచరణకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని వారు విమర్శించారు. ఆరు గ్యారెంటీలు.... 60 పథకాల పేరుతో ప్రజల చెవిలో పువ్వు పెట్టారని బొక్క నర్సింహారెడ్డి, అంజన్ కుమార్ గౌడ్, బుక్క వేణుగోపాల్, తోకల శ్రీనివాస్ రెడ్డి ధ్వజమెత్తారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా ఏదో గొప్పలు సాధించినట్లుగా కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ సంబరాలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

**ఆర్డీవోకు చార్జిషీట్ అందజేత**

అనంతరం ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ రాజేంద్రనగర్ ఆర్డిఓ కు బీజేపీ నేతలు చార్జిషీట్ అందజేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నేతలు జోగు రవి, జయానంద రెడ్డి అలియాస్ చిన్న తదిత పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.ం

# కార్తీకమాసం ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు

**భ్రమరాంబిక మల్లికార్జున స్వామికి తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్ అభిషేకం**



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 2 నగర నిజం కార్తీక మాసం ముగింపు సందర్భంగా నందిగామ మండల పరిధిలోని వెంకమ్మ గూడ తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మల్లికార్జున స్వామికి అభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆ దేవుడు చల్లగా చూడాలని మల్లికార్జున స్వామిని కోరుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఇటికల కృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 128 వినతులు

**ప్రజావాణి వినతులను సత్వరమే పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 2 నగర నిజం :ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని, ప్రజా వాణి పిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఆసరా పెన్షన్, భూ సమస్య లపై (128 )ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధాన్య పథకాలకు జిల్లా అధికారులు ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు లక్ష్యాలను పూర్తిచేసేందుకు కృషి చేయాలని అన్నారు.ముందుగా పర్మిషన్ తీసుకోకుండా గురు కుల స్కూల్స్, కాలేజీలలో ,పాటశాల లో ఎవ్వరిని కూడా అనుమతించరాదని, అనుమతి లేకుండా ఎవరైనా గురుకుల స్కూల్స్, కాలేజి లలో ప్రవేశించడం జరిగితే సొసైటి రూల్స్ కు విరుద్దమని ,కాబట్టి ఎవ్వరిని కూడా అనుమతించరాదని హెచ్చరించారు. సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రి ని వేగవంతం చేయాలనీ అధికారులకు ఆదేశించారు. మధ్యాహ్న భోజనానికి సంబంధించి అంగన్వాడీలు, పాఠశాలలు, రెసిడెన్సి పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో ఎలాంటి చిన్న లోపం లేకుండా చూసుకోవాలని అన్నారు. అన్ని పాఠశాలలో సంక్షేమ వసతి గృహాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని సజావుగా అమలు చేయాలనీ అధికారులకు ఆదేశించారు.సి.ఎం.కప్ క్రీడలను డిసెంబర్ 7వ తేదీ నుండి 21వ తేదీ వరకు చేపడుతున్నందున ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు.డిసెంబర్, 7వ తేదీ నుండి 8వ తేదీ వరకు గ్రామపంచాయతీ స్థాయిలో క్రీడలు నిర్వహించాలని , అదే నెలలో 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మండల స్థాయిలోను, 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు జిల్లా స్థాయిలో క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలాల ప్రత్యేక అధికారులు మండల స్థాయిలో జరిగే అన్ని అంశాలపై దృష్టి సారించి ప్రత్యేక చొరవ చూపించాలని అన్నారు. ముఖ్యంగా సంబంధిత శాఖల అధికారులు కిందిస్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ఎక్కడ సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుదీర్, ట్రైని కలెక్టర్ ఉమా హారతి, ఆర్ డి ఓ వాసు చంద్ర, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్‌లో ఘనంగా ఆరోగ్య ఉత్సవాలు




నాగర్ కర్నూల్ డిసెంబర్ 2 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) తెలంగాణ రాష్ట్రంలో రెండవ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు,అందులో భాగంగా సోమవారం ఆరోగ్య దినోత్సవం కార్యక్రమం ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, హైదరాబాద్ నుండి వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా నర్సింగ్ కాలేజీలు ప్రారంభించినారు.నాగర్ కర్నూల్ ఉయ్యాలవాడ ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి, నాగర్ కర్నూల్ డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, నాగర్ కర్నూల్ జర్నల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రఘు, వైద్య, నర్సింగ్ విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ జిల్లాలో పారామెడికల్ కోర్సులను అందుబాటులోకి తేవడంతో జిల్లాలో విద్యార్థులకు లాభ సాటిగా ఉంటుందని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎంతగానో తోడ్పాటు అందుతుందని తెలిపారు. ప్రజా విజయవత్సవాల్లో భాగంగా సోమవారం వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే నాగర్ కర్నూల్ ప్రభుత్వ జర్నల్ ఆస్పత్రిలో ప్రత్యేకంగా ట్రాన్స్ జెండర్లకు క్లినిక్ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# మెడికల్ కళాశాల నూతన భవన తుదిదశ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ డిసెంబర్ 2 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) నాగర్ కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాల నూతన భవనాన్ని వైద్య విద్యార్థుల తరగతుల నిర్వహణకు అన్ని సదుపాయాలతో సంసిద్ధం చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు.ఉయ్యాలవాడ సమీపంలో 25 ఎకరాల్లో నిర్మితమవుతున్న నూతన మెడికల్ కళాశాల భవనం మెడికల్ కళాశాల విద్యా ర్థుల (బాలబాలికలు) ప్రొఫెసర్ల వసతి గృహాలు నూతన భవనాలను, నూతనంగా నిర్మితమౌతున్న మెడికల్ కళాశాల తరగతి గదుల భవనాలను సోమవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....... నూతన మెడికల్ కళాశాలలో చివరి దశలో ఉన్న పనులను వేగవంతం పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో నూతన మెడికల్ కళాశాల భవనాన్ని ప్రారంభించేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

కలెక్టర్ వెంట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి, నాగర్ కర్నూల్ డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, నాగర్ కర్నూల్ జర్నల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రఘు, ఇతర వైద్య కళాశాల సిబ్బంది వైద్యులు తదితరులు ఉన్నారు.




Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# పీడీఎస్ రైస్ విదేశాలకు తరలించడం వెనుక పెద్ద మాఫియా

**ఇదో జాతీయ స్థాయి కుంభకోణం**
**దీనిపై కేంద్ర ప్రభుత్వం సీబీఐతో విచారణ జరిపించాలి**
**ఐహెచ్ఆర్ఏ స్టేట్ సివిల్ రైట్స్ చేర్మెన్ కారణం తిరుపతి నాయుడు డిమాండ్**



గుంటూరు డిసెంబర్ 2 (నగరనిజం న్యూస్ )రాష్ట్రంలో పీడీఎస్ రైస్ విదేశాలకు తరలించడం వెనుక పెద్ద మాఫియా..ఉందని ఐహెచ్ఆర్ఏ స్టేట్ సివిల్ రైట్స్ చేర్మెన్ కారణం తిరుపతి నాయుడు ఆరోపించారు. ఇదో జాతీయ స్థాయి కుంభకోణం అని పేర్కొన్నారు.. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. దీనిపై సీబీఐతో విచారణ జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.పేదల పొట్టకొట్టి 48 వేల కోట్ల రూపాయల ప్రజల డబ్బును పందికొక్కుల్లా తినేసిన దోపిడీ చేశారని మండిపడ్డారు. తిలా పాపం తలా పిడికెడు అన్నట్లు.. రేషన్ బియ్యం స్మగ్లింగ్ వెనుక ప్రజా ప్రతినిధుల ప్రమేయం ఉందని ఆరోపించారు. కింద నుంచి ఉన్నత స్థాయి వరకు కొంతమంది అవినీతి అధికారుల పాత్ర ఉందన్నారు.ఎవరికి దక్కాల్సిన వాట వాళ్లకు చేరుతుండటంతో నిఘా వ్యవస్థ పూర్తిగా కళ్ళుమూసుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన మూడేళ్లలో రాష్ట్రంలోని పోర్టుల నుంచి 2 కోట్ల టన్నుల రేషన్ బియ్యం అక్రమంగా రవాణా అయ్యిందంటే మన చెక్ పోస్టుల పని తీరు ఏంటో అంచనా వేయొచ్చన్నారు. ఏ స్థాయిలో అవినీతి జరుగుతుందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. “అక్రమ బియ్యాన్ని పట్టేందుకు మీరు బోట్లు వేసుకొని సముద్రంలో హడావిడి చేయడం కాదు. నిజాలు నిగ్గు తేల్చండి” అంటూ కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.“పేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యం అక్రమంగా పోర్టు దాకా ఎలా చేరుతుంది ? మూడేళ్లలో 2 కోట్ల టన్నుల రేషన్ బియ్యాన్ని ఎలా సేకరించారు ? దీని వెనకున్న బియ్యం దొంగలెవరు? రూ.48 వేల కోట్లు ఎవరెవరు తిన్నారు? అప్పటి ప్రభుత్వ పెద్దలకు బియ్యం మాఫియాతో సంబంధాలు ఉన్నాయా? కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐతో విచారణ జరిపించాలి” తిరుపతి నాయుడు డిమాండ్ చేశారు.

# మంచర్ల నరేందర్‌ను ఘనంగా సన్మానించిన గులాబీ నేతలు

**నరేందర్ కు డాక్టరేట్ దక్కడం పట్ల బీఆర్ఎస్ నేతల హర్షం**





రాజేంద్రనగర్, డిసెంబర్ 2(నగరనిజం ప్రతినిధి):డాక్టరేట్ దక్కించుకున్న భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత, దళిత నేత మంచర్ల నరేందర్ ను పలువురు శంషాబాద్ మండల్ గులాబీ నేతలు అభినందించారు. ఈ మేరకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలానికి దళిత నేత, బీజేపీ సీనియర్ నేత మంచర్ల నరేందర్ కు ఇటీవల తమిళనాడు లోని హొసూర్ వేదికగా ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ అకాడమీ డాక్టరేట్ ప్రధానం చేసిన విషయం తెలిసిందే. రాజకీయ, సామాజిక రంగంలో నరేందర్ చేసిన సేవలకు గాను ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందజేశారు. ఈ నేపథ్యం లో శంషాబాద్ మండలానికి చెందిన బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేతలు చిన్నగండు రాజేందర్, మంచర్ల హరికృష్ణ, ఆర్ కే రమేష్, వీరమల్లు హనుమంతు ముదిరాజ్ సోమవారం నాడు మంచర్ల నరేందర్ ను అభినందించారు.ఈ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. దళిత సామాజిక వర్గానికి చెందిన బీజేపీ నేత నరేందర్ కు డాక్టర్ ఇట్ పురస్కారం లభించడం హర్షనీయమని గులాబీ నేతలు పేర్కొన్నారు. నరేందర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని వారు ఆకాంక్షించారు.

# 16లక్షల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించాలి

**విద్యార్థుల సామూహిక దీక్షా**
**గందగోళంగా విద్యా వ్యవస్థ - అయోమయం స్థితిలో విద్యార్థులు**
**ఒకవైపు విద్యార్థుల దీక్షలు - మరోవైఊ రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన సంబరాలు**
**విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు చెల్లించరా!- రాష్టం తెలంగాణ ఉద్యమం తరహా మరో విద్యార్థి ఉద్యమం తధ్యం.**
**ప్రభుత్వానికి ఆర్.కృష్ణయ్య అల్టిమేట్టం**



హైద్రాబాద్ డిసెంబర్ 2 ( నగరనిజం న్యూస్ )రాష్ట్రంలోని ఇంజనీరింగ్/ పీజీ/ డిగ్రీ తదితర కాలేజీ కోర్సులు చదువుతున్న 16 లక్షల 75 వేలమంది బీసీ/ఎస్సీ/ఎస్టీ/మైనారిటీ విద్యార్థుల స్కాలర్షిప్లు ఫీజుల బకాయిలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. విద్యార్థుల స్కాలర్షిప్ బిల్లులు చెల్లించాలకపోతే రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమం తరహా మరో విద్యార్థి ఉద్యమం తధ్యం మని హెచ్చరించారు.బిసి విద్యార్థుల ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బిసి భవన్ లో విద్యార్థుల సామూహిక దీక్షా నిర్వహించారు. ఈ దీక్ష రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ దీక్షలో వివిధ విద్యార్థి సంఘాలకు చెందినా నేతలు పెద్ద ఎత్తున విద్యర్థులిఉ హాజరైనారు.దీక్షకు ముఖ్య అతిదిగా విచ్చేసిన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కొందరు విద్యార్థులు రక్తాన్ని-కిడ్నీలను అమ్ముకొని బకాయిలు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారని ఆర్ కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలోని కొందరు అధికారులు ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని ఎత్తివేయడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఫీజు రియంబర్స్ మెంట్ పథకం పెట్టిన ఈ 16సంవత్సరాల సమయంలో సమాజంలో పెద్ద ఎత్తున గుణాత్మకమైన పరిణామాలు జరిగాయి అన్నారు. సమాజంలో ఇతర మార్పు తెస్తున్న ఈ స్కీము ప్రభుత్వం నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నట్లు విమర్శించారు.క ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు 4వేల కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ లేని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఫీజులబకాయిలు రాకపోవడం వలన కోర్సు పూర్తి అయినవారికి సర్టిఫికెట్లు ఇవ్వలేదు. సర్టిఫికెట్లు రాకపోవడంతో ఉన్నత కోర్సులలో చేరడం లేదు. అంతే కాదు ఉద్యోగాలు కూడా పొందడం లేకపోతున్నారు. ఈ దీక్ష కార్యక్రమం లో వేముల రామ కృష్ణ, సుదాకర్ ముదిరాజ్,నీల వెంకటేష్,సి.రాజేందర్,అనంతయ్య, రందావ్, నందగోపాల్ బాలయ్య రాజు,అరవింద్,,తదితరులు పాల్గొన్నారు.

# వెంకమ్మగూడ గ్రామంలో సీసీ కెమెరాల ప్రారంభించిన సీఐ ప్రసాద్

**సీసీ కెమెరాల దాతలను సన్మానించిన సీఐ ప్రసాద్**





షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 2 నగర నిజం నేరాలు అరికట్టడానికి సీసీ కెమెరాలు ఎంతగానో దోహదం చేస్తాయని నందిగామ సీఐ ప్రసాద్ అన్నారు. నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామాల్లో సీసీ కెమెరాల దాతల మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్, సింగిల్విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, మాజీ ఉపసర్పంచ్ మొగిలిగిద్ద మధు గౌడ్, గుండాల వేణుగోపాల్, గుండాల సాములైయ్య సహాయక తో ఏర్పాటు చేసిన 11 సీసీ కెమెరాలను వెంకమ్మగూడ గ్రామములోని పోచమ్మ, ఎల్లమ్మ, హనుమాన్, మల్లన్న బీరప్ప ఆలయాలకు ఇన్స్పెక్టర్ ప్రసాద్ లో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా సీఐ ప్రసాద్ మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన దాతలు బుయ్యని వీరేందర్ గౌడ్, గుండాల వేణు గోపాల్, గొల్లపల్లి అశోక్, గుండాల సామూలయ్య, మొగలిగిడ మధు, ను సీఐ ప్రసాద్, ఎస్ ఐ గోపాల క్రిష్ణ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గుండాల మల్లేష్, మొగిలిగిద్ద రాఘవేందర్ గౌడ్, చిర్ర నరసింహ, బండ కుమార్, గొల్లపల్లి అంజయ్య, బండ మల్లేష్, మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్, వీ మహేందర్, బుయ్యని వెంకటేష్ గౌడ్, వడ్డే రవి, మొగిలిగిద్ద మహేందర్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు ఎన్ కౌంటర్ భూటకం

**తక్షణమే హైకోర్టు సిట్టింగ్ జడ్జీ చే న్యాయ విచారణ జరిపించాలని ప్రజాసంఘాల నాయకుల డిమాండ్**



హైదరాబాద్ డిసెంబర్ 2 (నగరనిజం న్యూస్ )ములుగు జిల్లా, ఏటూరునాగారం ఏజెన్సీ ప్రాంతంలో ఆదివారం రోజు ఎన్ కౌంటర్ పేరుతో ఏడుగురిని పొట్టన పెట్టుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ పోలీసు చర్యను ఇఫ్టూ(శ్రామిక స్పందన) జాతీయ, రాష్ట్ర కార్యదర్శులు షేక్ షావలి, కర్నాటి మల్లేష్, ఐపిఓడబ్ల్యూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పెర్క సునీత ఆదివారం రోజు పంపిన ఒక సంయుక్త పత్రిక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని వారు ఈసందర్భంగా డిమాండ్ చేశారు. అధికారానికి ముందు అదికారం తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చిందని, వాటిని అమలుచేయడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన పోరాడుతున్న ఉద్యమ కారులపై అణిచివేత కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా, ఎన్ కౌంటర్ పేరుతో దుర్మార్గమైన హత్యలకు పాల్పడడము అమానుష, అప్రజాస్వామిక చర్య అని ఎండగట్టారు. కేంద్రంలో నరేంద్రమోదీ బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో తమ అడవిని, నేలను పరిరక్షిస్తున్న ఆదివాసి గిరిజన ప్రజలపై మావోయిస్టులు అనే ముద్ర వేసి, మారణహోమానికి పాల్పడుతున్న క్రమంలో, కేంద్ర ప్రభుత్వానికి దీటుగా తాముకూడ బడా కార్పొరేట్ సంస్థల దోపిడీకి, వారి ప్రయోజనాలకు నమ్మకమైన ఏజేంట్లమని రుజువు చేసుకోవడానికి చేసిన రాజకీయ హత్యలని అన్నారు. అధికారంలోకి ఎవరు వచ్చిన బడా భూర్జువ, భూస్వామ్య, సామ్రాజ్యవాద దళారి దోపిడీ పాలకవర్గ ప్రయోజనాలే తప్ప, ప్రజల ప్రయోజనాలను, పౌర పౌర ప్రజాస్వామిక హక్కులను కాలరాచే పాలకులు ఉన్నంత కాలం హత్యలు, అత్యాచారాలు కొనసాగుతూనే ఉంటాయనే దానికి ములుగు ఎన్ కౌంటర్ ఒక ఉదాహరణ మాత్రమేనని స్పష్టం చేశారు. ఎక్కడో ముందుగా పట్టుకుని, తీవ్ర చిత్రహింసలకు గురిచేసి, ఆతర్వాత కాల్చిచంపి, పకడ్బందీగా ఎన్ కౌంటర్ కట్టకథలు అల్లడంలో ఆరితేరిన పోలీసులకు ఇదో కట్టుకథ అనే అనుమానాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్న ఎన్ కౌంటర్లో పాల్గొన్న సంబందిత పోలీసు, పోలీసు అధికారులను సస్పెండ్ చేసి, హత్యానేరం కేసులు నమోదుచేయాలని, వెంటనే హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపంచాలని డిమాండ్ చేశారు. ములుగు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి సీతక్కకు ఏమాత్రం ఈప్రాంత గిరిజన ప్రజలపై ప్రేమ అభిమానం ఉన్న వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని కోరారు.

# దోసా స్ట్రీట్ కెఫెను ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్

**యువత స్వశక్తితో పైకి రావాలని నరేందర్ పిలుపు**





రాజేంద్రనగర్, డిసెంబర్ 2(నగరనిజం ప్రతినిధి):నిరుద్యోగ యువత స్వశక్తితో జీవితంలో పైకి రావాలని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ పిలుపునిచ్చారు. నేటి రోజుల్లో అందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు దక్కడం సాధ్యం కాదని, అందువల్ల యువత తమ కాళ్లపై తాము నిలబడడానికి వ్యాపార రంగంపై దృష్టి సారించాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. గచ్చిబౌలి పరిధిలోని అంజయ్య నగర్ లో ఆదివారం రాత్రి మహమ్మద్ యూసుఫుద్దీన్, సయ్యద్ ఇక్రం అహ్మద్ ఏర్పాటుచేసిన దోసా స్ట్రీట్ కెఫె ప్రారంభోత్సవ వేడుకకు నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు దోసా స్ట్రీట్ కెఫె ను లాంఛనంగా ప్రారంభించిన నరేందర్.... కెపే యజమానులను అభినందించారు. యువత స్వసక్తితో పైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఉన్నత విద్యను చదివిన యువత ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ కాలం వెళ్లదీయకుండా తమ కాళ్లపై తాము నిలబడాలని ఆయన ఉద్బోదించారు. ఇలా స్వశక్తితో వ్యాపార రంగంలో రాణిస్తే మరికొందరు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించిన వారు అవుతారని నరేందర్ అభిప్రాయపడ్డారు.

**నరేందర్ కు ఘనంగా సన్మానం**

ఈ సందర్భంగా దోసా స్ట్రీట్ కెఫె యజమానులు మహమ్మద్ యూసుఫుద్దీన్, సయ్యద్ ఇక్రం అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్ ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.



# హెల్ టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ఆద్వర్యంలో కార్తీక మాస వన బోజనాలు



హైదరాబాద్ డిసెంబర్ 2 (నగరనిజం న్యూస్ ) హెల్ టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ఆద్వర్యం లో కార్తీక మాస వన బోజనాలు జింకల పార్క్, వనస్థలిపురం లోకన్నులపండుగగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురి పేదలకు బట్టలు చేరేల పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో హెల్ టాటా మణి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు ఫౌండర్ డా. లౌర్దు జ్యోతి కాకుమాను, ఫౌస్టినా ఫౌండేషన్ నేషనల్ న్యూ ఢిల్లీ చైర్మన్ మరియు ఫౌండర్, డా. లూర్దు జ్యోతి కాకుమాను, పిల్లర్మాత ఫౌండేషన్ నేషనల్ న్యూ ఢిల్లీ చైర్మన్ మరియు ఫౌండర్ పోలంకి జగదీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తాయని మాజీ డిప్యూటీ సర్పంచ్ మధు సన్మానించిన సీఐ ప్రసాద్



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 2 నగర నిజం నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తాయని నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ మాజీ డిప్యూటీ సర్పంచ్ మధు గౌడ్ అన్నారు. వెంకమ్మగూడ గ్రామలోని హనుమాన్ దేవాలయం నందిగామ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది అని మాజీ డిప్యూటీ సర్పంచ్ మధు తెలిపారు. ఈ సందర్బంగా ఆయనకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ,ముబారక్ చెక్కుల పంపిణీ

**మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి**



నారాయణపేట,డిసెంబర్ 2, (నగర నిజం ):మక్తల్ నియోజకవర్గంలోని అమరచింత, ఆత్మకూరు మండలాల్లో షాధీముభారక్/కల్యాణ లక్ష్మీ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ డా. వాకిటి శ్రీహరి మరియు మండల ముఖ్య నాయకులు. పాల్గొన్నారు. అమరచింత మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన తరగతి గదుల నిర్మాణ పూజా కార్యక్రమానికి మొత్తం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరయ్యారు. అదేవిధంగా బాలకృష్ణాపురం గ్రామ మాజీ ఉపసర్పంచ్ చిన్న చాందు గారు గత కొన్ని రోజులుగా పక్షవాతంతో బాధపడుతున్నారని తెలిసి వారిని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంటా మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మొక్కల్లో ఈ నెల 15న జరగబోయే శ్రీశ్రీశ్రీ పడమటి ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి నిర్వహించిన సమీక్ష సమావేశంలో మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యేవాకిటి శ్రీహరి హాజరయ్యారు. బ్రహ్మోత్సవాల కార్యక్రమాలపై అధికారులతో అడిగి తెలుసుకున్నారు ఈ సమీక్ష సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణారెడ్డి మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ మరియు పలు విభాగాల ఉన్నత అధికారులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై సీఎం రేవంత్ రెడ్డి మౌనమేడాలి



ఖమ్మం /నగర నిజం ప్రతినిది/ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్రంలో అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మౌనం వీడాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు తోళ్ల సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.సోమవారం నేలకొండపల్లి మండల కేంద్రంలో సుద్దేపల్లి గ్రామంలోని ఎమ్మార్పీఎస్ గ్రామ సభను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో అనేక రాష్ట్రాలు వర్గీకరణ అమలు పట్ల ముందుకు వెళ్తుంటే తెలంగాణలో మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. అదే సందర్భంలో నిండు అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ చేస్తానని ప్రగల్బాల్ పలికిన రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ లేకుండానే ఉద్యోగ నియామకాలు చేపడుతున్నారు తక్షణమే వర్గీకరణ అమలు చేయాలని లేనియెడల మాదిగల ఆగ్రహానికి కాంగ్రెస్ పార్టీ గురికాక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రాయబారపు గురవయ్య మాదిగగ్రామ అధ్యక్షుడు దారమళ్ళ వెంకటేష్ మాదిగ తోళ్ల వెంకటేశ్వర్లు మాదిగ తోళ్ళ శ్రీను మాదిగ నేలకొండపల్లి టౌన్ అధ్యక్షులు గుండె పొంగు శ్రీకాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలకు సహకరించిన మాజీ వార్డు సభ్యులు గుండాల వేణుగోపాల్ సన్మానించిన సిఐ ప్రసాద్





షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 2 నగర నిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మ గూడ గ్రామానికి చెందిన 11 సీసీటీవీ కెమెరాలను పోచమ్మ గుడి,ఎల్లమ్మ గుడి,హనుమాన్ దేవాలయం,మల్లన్న దేవాలయం,బీరప్ప గుడి ల దగ్గర ఇన్స్పెక్టర్ ప్రసాద్ గారి ఆధ్వర్యం లో ఏర్పాటు చేయడం జరిగింది...ఇట్టి కార్యక్రమంలో కెమెరాల దాతలు గుండాల వేణు గోపాల్, బుయ్యని వీరేందర్ గౌడ్,గొల్లపల్లి అశోక్,గుండాల సాములయ్య,మొగిలిగిడ్డ మధు ను నందిగామ ఇన్స్పెక్టర్ ప్రసాద్ అభినందించి సన్మానం చేయడం జరిగింది...ఒక్క కెమెరా 100 మంది పోలీసు లతో సమానం అని ,మండలం లోని మిగతా ఊరి ప్రజలు ,నాయకులు ,దాతలు ముందుకు వచ్చి గ్రామాల్లో కెమెరా ల ఏర్పాటు లో ముందుకు రావాలి అని కొరటం జరిగింది...ఇట్టి కార్యక్రమంలో కెమెరా ల ఏర్పాటులో గ్రామస్తులతో మాట్లాడి ఏర్పాటు చేయడం లోకృషి చేసిన ఏఎస్ఐ గోపాల్, ఏఎస్ఐ శ్రీనివాస్ ,శ్రీకాంత్ కానిస్టేబుల్ ను ఇన్స్పెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

## దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ములుగుకు భారీ ఎత్తున తరలివెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ములుగు మండలం, డిసెంబర్, 2,(నగర నిజం): బండ తిమ్మాపూర్ గ్రామంలో హిందుస్థాన్ కోకా కోలా బేవరేజెస్ పరిశ్రమకు చెందిన అవిన్యా ఫ్యాక్టరీని ప్రారంభోత్సవం చేయడానికి విచ్చేసిన గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డికి స్వాగతం పలకడానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలివెళ్లిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలాపురం కనకయ్య యాదవ్, పాతూరి వెంకటస్వామి గౌడ్, దుబ్బాక మండల పార్టీ అధ్యక్షులు కొంగరి రవి,దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు, అక్బర్ పేట మండల అధ్యక్షులు అక్కపల్లి బాల్ నర్సాగౌడ్ గౌడ్,మిరుదొడ్డి మండల పార్టీ అధ్యక్షులు మిద్దెల రాజేశం, రాయపోల్ మండల పార్టీ అధ్యక్షులు తప్పేట సుధాకర్, చేగుంట మండల పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, చెరుకు విజయ రెడ్డి (అమర్), సోలిపేట ప్రసాద్ రెడ్డి, గడిల జనార్దన్ రెడ్డి, మిద్దెల సామి, బండారి లాలు, పంచమి గణేష్, బొమ్మెర శ్రీధర్, కడుతూరి నరేందర్ రెడ్డి, పోతారం ప్రతాప్,బాల్తే వెంకటేశం, పాతూరి శ్రీనివాస్ గౌడ్, ఎల్లన్న గారి వంశీచందర్ రెడ్డి,చెన్నై భూపాల్ గౌడ్, సద్ది రాజిరెడ్డి, ఐలాపురం మహేష్, రామారావు దుర్గ ప్రసాద్, మరియు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లడం జరిగింది.

## ట్రస్మా ఆధ్వర్యంలో ముగిసిన ప్రధానోపాధ్యాయుల కాన్ఫరెన్స్

**యూడైస్ ప్లస్ లో విద్యార్థుల వివరాలు నిర్లక్ష్యం చేయొద్దు**




కూకట్పల్లి డిసెంబర్ 02,(నగర నిజం ప్రతినిధి నగేష్) :తెలంగాణ గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హెడ్మాస్టర్ల కాన్ఫరెన్స్ జరిగింది. సూరారం లోని విఐపి ఫంక్షన్ హాల్ లోఎనర్జీ టు సినర్జీ న్యూ డైరెక్షన్స్ 2025 అనే అంశంపై పాఠశాల యాజమాన్యం, హెడ్మాస్టర్లకు ఒక్క రోజు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన యుడైస్ ప్లస్ తోపాటు ఇతరత్రా ఆన్లైన్, అపార్, ఎన్ ఈ పి సమస్యలపై సమగ్రంగ అధికారులు వివరించారు. ఆన్లైన్ పనులను ఏ మాత్రం నిర్లక్ష్యం చేయొద్దని తెలిపారు. ఎప్పటికప్పుడు అప్డేట్స్ ను త్వరతగతిన పూర్తి చేయాలన్నారు. సమస్య లు ఉంటే వెంటనే సంబంధిత సిబ్బంది దృష్టి కి తీసుకురావాలని కోరారు. స్టేట్ ప్లానింగ్ కో ఆర్డినేటర్ మురలి కృష్ణ, మేడ్చల్ జిల్లా అకాడమిక్ మనిటరింగ్ అధికారి రవీందర్ రాజు, ఏఎచ్ పిఎస్ రీజినల్ డైరెక్టర్ కౌశిక్ రెడ్డి, విస్బిల్టీ అఫ్ లెర్నింగ్ మెంటార్ అండ్ ట్రైనర్ రఘురామ్, లు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు.పలు అనుమానలను నివృత్తి చేశారు. ఈ సందర్బంగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రయివేట్ యాజమాన్యాలు అప్రమత్తం గా ఉండాలన్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చే నూతన ఆన్లైన్ ల అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కే రామేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, రాష్ట్ర నాయకులు రాంచంద్రయ్య, చింతల మల్లేష్, హన్మంతా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమం లో పాల్గొన్న యువతకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 5% రిజర్వేషన్ కల్పించాలి

**-తెలంగాణ యువ జనసమితి ఖమ్మం జిల్లా కన్వీనర్ బట్టు రాజేందర్ నాయక్**



ఖమ్మం(నగర నిజం ప్రతినిది )తెలంగాణ యాత్ డే డిసెంబర్ 3 సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నిరుద్యోగ యువత కు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాల్లో 5%రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ యువ జన సమితి ఖమ్మం జిల్లా కన్వినర్ బట్టు రాజేందర్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతు ఉద్యమంలో ప్రధాన నినాదం నియామకాలు అని తెలంగాణ ఉద్యమం లో మా ఉద్యోగాలు మాకు మా రాష్ట్రం మాకు కావాలంటూ యువకుడు శ్రీకాంతచారి ఆత్మ బలిదానం చేసుకున్నారని అలాగే వేలాది మంది యువత స్వరాష్ట్రము కొరకు పోరాడరని అని అలాంటి యువకులకు ప్రభుత్వం 5%రిజర్వేషన్ కల్పించాలని ఆలా చేసినప్పుడే అమరుడు శ్రీకాంతచారికి నిజమైన ఘన నివాళి అని అయన అన్నారు. తెలంగాణ ఉద్యమ రథసారధి కోదండరాం నాయకత్వాన్ని బలపరుస్తూ జనసమితి పార్టీలోకి వస్తున్నారని రాజేందర్ అన్నారు ఈ సందర్బంగా యువకులకు కండువా పార్టీలోకి ఆహ్వానించారు.

## బండ తిమ్మాపూర్ లోని కొకాకోలా కంపెనీ ప్రారంభోత్సవంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలసిన డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి





**ములుగు మండలం, డిసెంబర్ , 2,(నగర నిజం): బండ తిమ్మాపూర్ గ్రామంలో హిందుస్థాన్ కోకా కోలా బేవరేజ్ స్ కంపెనీ ప్రారంభోత్సవానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి**

## సీసీ కెమెరాలు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తాయని చేగుర్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, సన్మానించిన సీఐ ప్రసాద్



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 2 నగర నిజం నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తాయని నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో చేగూర్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, అన్నారు. వెంకమ్మగూడ గ్రామలోని వీరప్ప దేవాలయం నందిగామ ఇన్స్పెక్టర్ ప్రసాద్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటు సహకరించిన చేగూర్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, శాలువులతో ఘనంగా సన్మానించిన నందిగామ సిఐ ప్రసాద్

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్ వెంకట్ రామ్ రెడ్డి



ములుగు మండలం, డిసెంబర్, 2 ,(నగర నిజం): బండ తిమ్మాపూర్ గ్రామం లో హిందుస్థాన్ కోకా కోలా బేవరేజ్ స్ ఫ్యాక్టరీని ప్రారంభించడానికి విచ్చేసిన గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హెలిప్యాడ్ దగ్గర స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్ వెంకట్ రామ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది . అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా పార్టీ కొరకు పనిచేసిన కార్యకర్తలకి గుర్తింపు తప్పకుండా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు .ఈ కార్యక్రమంలో కప్పర భానుప్రకాశరావు, అనిల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ప్రభుత్వాలు అప్రజాస్వామికతను అణచివేతను విడనాడాలి

**సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య**







నారాయణపేట, డిసెంబర్ 2,( నగర నిజం ):నారాయణపేట జిల్లా కేంద్రానికి వచ్చినటువంటి గుమ్మడి నరసయ్య మాజీ ఎమ్మెల్యే , సిపిఐ(ఎంఎల్ ) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పర్యటన సందర్భంగా భగత్సింగ్ భవన్ లో విలేకరుల సమావేశం ఈ విలేకరుల సమావేశంలో గుమ్మడి నరసయ్య గారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో ప్రజల పట్ల, కార్మికుల పట్ల ప్రజాస్వామికంగా, అణచివేత ధోరణి వ్యవహరిస్తున్నాయని అన్నారు. రైతులు కార్మికులు నిరసనలు తెలిపే హక్కులు కూడా అరిస్తున్నారు. ఆందోళనలకు మద్దతు తెలిపే కార్మిక రైతు నాయకులను అర్బన్ నక్సలైట్ల పేరుతో దేశంలో అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. నరేంద్ర మోడీ గత పది సంవత్సరాలు అంబానీ తదితర కార్పొరేట్లకు అనుకూలమైన విధానాలని అమలు చేశారు ఆ కార్పొరేట్ వ్యక్తులకు లక్షల కోట్ల రూపాయల లాభం చేసే విధానాలను అమలు చేశాడు. 10 లక్షల కోట్ల రూపాయల బ్యాంకు లోన్లను రద్దు చేశారు. 8 లక్షల కోట్ల పన్ను రద్దు చేశారు. అనేక ప్రభుత్వ రంగాలను ఆదానికి అంబానికి కట్టబెడుతున్నాడు. కార్పొరేట్ల ఆదాయం పెరిగే రకంగానే పది సంవత్సరాలు పనిచేశాడు. ప్రస్తుతం మోడీ 3వ సారి గెలిచిన తర్వాత కూడా పాత విధానాలని అమలు చేస్తున్నాడు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత కెసిఆర్ అమలు చేసినట్టుగానే అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కూడా కేసీఆర్ విధానాలను కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలో అనేక చోట్ల పేద ప్రజలను బెదిరించి అణిచివేసి వాళ్ళ భూముల్ని గుంజి ఫార్మా కంపెనీలకు, కార్పొరేట్ కంపెనీలకు భూమిని ఇవ్వటానికి తహతహలాడుతున్నాడు. హైదరాబాదులో హైడ్రా పేరుతో ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. లగచర్లలో రైతుల నిరసనని లెక్క చేయలేదు. ఆందోళనకు తలపువాల్సి వచ్చింది. రైతులకు నేటికీ 500 బోనస్ కూడా ఇవ్వటం లేదు. రైతుబంధు కూడా మూడు సీజన్ల నుండి ఇవ్వడం లేదు. 500 బోనస్ రైతుబంధును వెంటనే విడుదల చేయాలి. వరి పత్తిని మద్దతు ధరకు ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నారాయణపేట నియోజకవర్గంలో ఎన్నికల హామీలో భాగంగా రేవంత్ రెడ్డి గారు ఎన్నికల బహిరంగ సభలో కోటకొండ, గార్లపాడు, కానుకుర్తి మండలాలు అధికారంలోకి రాగానే వందరోజుల్లో ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న మండలాలను సంగతి మూసే ఎత్తడం లేదు. వెంటనే మండలాలకు ప్రకటించాలని డిమాండ్ చేశారు. నారాయణపేట జిల్లా కేంద్రంలో చిట్టెం నర్సిరెడ్డి కాలనీ వాసులకు రెండు నిర్మించి ఇస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారు, జిల్లా కేంద్రంలోని మైనార్టీ కాలనీవాసులకు కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. నేటికీ అతి గతి లేదు. జూరాల ప్రాజెక్టు నుండి నారాయణపేట జిల్లాకు కొత్త జీవో ద్వారా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు కేజీ రామచందర్, హన్మేష్, జిల్లా కార్యదర్శి బి రాము,డివిజన్ కార్యదర్శి కె కాశీనాథ్, జిల్లా నాయకులు బి. యాదగిరి, జయ, రాము, టౌన్ కార్యదర్శి కెంచి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి

**కోర్టు తీర్పు సాకుతో కాలయాపన చేయొద్దు**
**రాష్ట్ర ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి**
**విజయవంతంగా సికింద్రాబాద్ జర్నలిస్టుల సమావేశం**



హైదరాబాద్ డిసెంబర్ 2(నగరనిజం న్యూస్)జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై రాష్ట్ర ప్రభుత్వం కోర్టు తీర్పులను సాకుగా చూపి గత ప్రభుత్వం లాగా అన్యాయం చేయొద్దని, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఆదివారం సికింద్రాబాద్ నామాలగుండు సమీపంలోని బీఎన్ ఆర్ గార్డెన్స్ లో సికింద్రాబాద్ నియోజకవర్గం జర్నలిస్టుల సమావేశం, హైదరాబాద్ జర్నలిస్టుల యూనియన్(హెచ్ యూజే) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, జీహెచ్ ఎంసీ పరిధిలో జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలకు స్థలం కేటాయింపులు చేయొద్దని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం అత్యంత బాధాకరమని, జర్నలిస్టులను ఉన్నత వర్గాలతో పోల్చడం సరైంది కాదని అన్నారు. జర్నలిస్టుల సమస్యల్లో ఇళ్ల స్థలాల సమస్య ప్రధానమైందని, గత ప్రభుత్వం కోర్టు కేసు సాకుతో పదేండ్లు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వకుండా కాలయాపన చేసిందని ధ్వజమెత్తారు. జీహెచ్ ఎంసీ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ త్వరలో కార్యాచరణ చేపడుతుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్ అని, జర్నలిస్టుల ఈ సంఘంలో సభ్యత్వ తీసుకుని సమస్యల సాధన కోసం జరిగే పోరాటాల్లో భాగస్వాములు కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు.

ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య మాట్లాడుతూ, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ మాత్రమే జర్నలిస్టుల పక్షాన పోరాడుతుందని, కుల మతాలకు అతీతంగా కలం కార్మికులంతా ఒక్కటే అన్న నినాదంతో హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతుందని అన్నారు. జర్నలిస్టులంతా సమిష్టిగా సంఘంలో సభ్యులుగా చేరి సమస్యలపై జరగబోయే కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. హెచ్ యూజే నాయకుడు రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు ఈ.చంద్రశేఖర్, రాజశేఖర్, హెచ్ యూజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి



ములుగు మండలం, డిసెంబర్, 2 ,(నగర నిజం): బండ తిమ్మాపూర్ గ్రామం లో హిందుస్థాన్ కోకా కోలా బేవరేజ్ స్ ఫ్యాక్టరీని ప్రారంభించడానికి విచ్చేసిన గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హెలిప్యాడ్ దగ్గర స్వాగతం పలికిన టి పి సి సి కార్యదర్శి నాయిని యాదగిరి మర్యాదపూర్వకంగా కలిసి స్వాతం పలికారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా పార్టీ కొరకు పనిచేసిన కార్యకర్తలకి గుర్తింపు తప్పకుండా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు .ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా పడమటి అంజన్న బ్రహ్మోత్సవాలు

**కురుమూర్తి, మన్యంకొండ తరహాలో ఏర్పాట్లు**
**సీఎం రేవంత్ , మంత్రి కొండా సురేఖలకు ఆహ్వానం**
**ఈనెల 13 నుంచి 19 వరకు బ్రహ్మోత్సవాలు, 15న రథోత్సవం**
**మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**
**బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల**



నారాయణపేట,డిసెంబర్2,( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని మఖ్తల్ శ్రీశ్రీశ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలను గతంలో ఎన్నడూ లేనంత అంగరంగ వైభవంగా, కురుమూర్తి, మన్యంకొండ జాతర ఉత్సవాల తరహాలో నిర్వహిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. ఆలయ ధర్మకర్త ప్రాణేశాచారి, ఈవో శ్యాంసుందరాచారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతర సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈనెల 13 నుంచి 19వరకు ఉత్సవాలు జరగనుండగా...14వ తేదీ ప్రభోత్సవం, 15న రథోత్సవం, 16న పాల ఉట్లు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఉత్సవాల పోస్టర్లు, కరపత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... మఖ్తల్ నలుమూలలా ఉత్సవాల స్వాగత తోరణాలను ఏర్పాటు చేసుకుందామని సూచించారు. మినీ ట్యాంక్ బండ్ నుంచి స్పెషల్ లైటింగ్, ఆంజనేయ స్వామి కటౌట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. జాతర ఉత్సవాల్లో పోలీసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షించాలని సూచించారు. మున్సిపాలిటీ పారిశుద్ధ్యం కోసం ఉత్సవాల కోసం తాత్కాలికంగా సిబ్బందిని నియమించుకోవాలని అన్నారు. తాగునీటి కోసం ఇబ్బంది లేకుండా, చుట్టు పక్కల పంచాయతీ ల నుంచి 30 వరకు ట్యాంకర్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. జాతర ఉత్సవాల సమయంలో వీధి దీపాలు సరిచూసుకోవాలని, నిమిషంకరెంటు కోతలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అంబులెన్సులు సిద్ధంగా ఉంచి, అత్యవసర వైద్యం అందేలా చూడాలని వైద్యాధికారులకు సూచించారు. ఉత్సవాల సమయంలో ప్రత్యేక ఆర్టీసీ బస్సులు గ్రామాలకు ఉండేలా చూడాలని, ప్రతి బస్సుపై జాతర ఉత్సవాల పోస్టర్లు ఉండాలని అన్నారు. సీఎం రేవంత్ తోపాటు, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ను ఉత్సవాలకు ఆహ్వానిస్తామని అన్నారు. రథోత్సవం ముందు రోజు ప్రభ సందర్భంగా స్వామి వారికి ఈనెల 14న పట్టు వస్త్రాలు సమర్పిస్తామని తెలిపారు. రహదారుల వెంబడి దుమ్ము, ధూళి రాకుండా నీళ్లు చల్లడం, ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూడటం, బారికేడ్లు అవసరమైన చోట ఏర్పాటు, గుడికి అడ్డంగా బ్యానర్లు కట్టరాదని తీర్మానించారు. ఉత్సవాల నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి, స్వచ్ఛందంగా సేవ చేసేవారిని గుర్తించాలని అన్నారు. వీఐపీ దర్శనాలను నిలువరించి, సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నేతలు బాలక్రిష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి, కట్టా సురేష్ గుప్తా, ఎ.రవి కుమార్, మల్లికార్జున్, రాజశేఖర్ రెడ్డి, తహసీల్దార్ సతీశ్, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, మున్సిపల్ కమిషనర్ భోగీశ్వర్లు, ఎంపీడీవో రమేశ్, విద్యుత్ ఏఈ రామకృష్ణ, డాక్టర్ హబీబ్ , వల్లంపల్లి లక్ష్మణ్, మందుల నరేందర్, ఆలయ అర్చకులు అరవిందాచారి, సిబ్బంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన విజయోత్సవాలు

**తాండూర్ మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 2:తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి కావస్తున్న సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా తాండూరు మండలంలో వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే మనోహార్ పర్యటించారు.పలు అభివృద్ధి పనులకు గ్రామాలలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఒకే సంవత్సరంలో వ్యవసాయానికిరూ. 54,280 కోట్లు ఖర్చుచేసిన ఏకైక రైతు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అన్నారు.దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రెండు లక్షల రుణమాఫీ, సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే సొంతమన్నారు. బషీరాబాద్ మండలం నుంచి కరణ్ కోట్ వరకు రోడ్ పనులకు లైన్ క్లియర్,భూనిర్వాసితులకు పరిహారం చెల్లింపు.మరొక వైపు.. గత ప్రభుత్వంలో చేసిన అప్పులకు 60 వేల కోట్ల రూపాయలు వడ్డీ కట్టిన, సంక్షేమ పథకాలు అమలు చేయడానికి వెనుక అడుగు వేయ్యలేదన్నారు. గృహ జ్యోతి, మహా లక్ష్మి పథకం ద్వారా మహిళలకు మేలు జరుగుతుందని..త్వరలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగుతుందని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కుల గణన అనేది చారిత్రాత్మకమైన నిర్ణయం గుర్తు చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 400 కోట్ల రూపాయలు రోడ్ల కోసం వినియోగించడం జరుగుతుందని, ప్రజా ప్రభుత్వంలో మహిళ సంఘాలకు పూర్వ వైభవం తీసుకురావడం జరిగిందని అన్నారు. ఏడాది పాలనలో నిరుద్యోగులకు 50 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. బిఆర్ఎస్ వాళ్ళు ఎన్ని కుట్రలు చేసినా గ్రూప్ -1, డిఎస్సి పరీక్షలు నిర్వహించి విజయవంతం చేయడం జరిగిందని చెప్పారు. తాండూరు మండలంలో 2024-25 సంవత్సరానికి గాను ఉపాధిహామీ ద్వారా మంజూరైన 2.75 కోట్ల పనులు మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలి

**జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి**
**పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్**



నారాయణపేట, డిసెంబర్ 2,( నగర నిజం):09 నెలల ట్రైనింగ్ పూర్తి చేసుకొని కొత్తగా విధుల్లో చేరుతున్న 78 కానిస్టేబుళ్లకు 47 మంది సివిల్ కానిస్టేబుల్లకు పోలీస్ స్టేషన్ వారిగా పోస్టింగ్ ఇవ్వడం జరిగింది. అలాగే 31 మంది అర్మడ్ రిజర్వు పోలీసులకు జిల్లా స్పెషల్ పార్టీ కి పోస్టింగ్ ఇచ్చి వారికి జిల్లా ఎస్పీ గారు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారులి మాట్లాడుతూ... పోలీసు శాఖలో పని చేయడం అనేది ప్రజలకు అత్యంత చేరువగా ఉంటూ సేవ చేసే గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. పోలీసుశాఖ మిగిలిన ఇతర ప్రభుత్వ ఉద్యోగాలతో పోలిస్తే ఎంతో భిన్నమైనదని, ఎన్నో సవాల్లతో కూడుకున్నదని, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీసు ఉద్యోగ బాధ్యతల్లో చేరిన మరుక్షణం నుండే ఎన్నో సవాల్లను ఎదుర్కొంటాడని శాంతి భద్రతల పరిరక్షణ కోసం అనుక్షణం పాటుపడతాడని పేర్కొన్నారు. పోలీసు శాఖలో ఏ హోదాలో ఉద్యోగంలో చేరినప్పటికీ ప్రతి ఒక్కరూ శాంతిభద్రతల పరిరక్షణలో సమాన ప్రాధాన్యత మరియు బాధ్యత కలిగి ఉంటారని అన్నారు. నూతన కానిస్టేబుళ్లకు ఉన్నతాధికారుల నుండి సంపూర్ణ సహాయ సహకారాలు అందుతాయని, వారి సూచనలకు ఆదేశాలకు అనుగుణంగా క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. నూతన కానిస్టేబుళ్లు అందరికీ వారి వారి శక్తి సామర్థ్యాలకు, విభిన్న నైపుణ్యాలకు తగినట్టుగా అవకాశాలు కల్పించబడతాయని పేర్కొన్నారు. రోజురోజుకీ పెరుగుతున్న సైబర్ క్రైమ్ వంటి సాంకేతికపరమైన నేరాల నేపథ్యంలో అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారిని అటువంటి చదువులు చదివిన వారికి సైబర్ క్రైమ్, ఐటి సెల్ వంటి విభాగాల్లో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. నేర నియంత్రణలో శాంతిభద్రతల పరిరక్షణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అత్యున్నత స్థాయిలో జిల్లలో పోలీసులు వినియోగిస్తున్నారని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. బాధతో పోలీసు స్టేషన్కు వచ్చే వారికి మేమున్నామనే భరోసా కల్పించాలని , విధి నిర్వహణలో కమ్యూనిటీ పోలీసింగ్కు ప్రాధాన్యమివ్వాలన్నారు. పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిని ప్రతి ఒక్కరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని, అధికారులు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. పోలీసులకు ప్రధాన బాధ్యత ప్రజల రక్షణ అని, వారి హక్కులకు, ఆత్మగౌరవానికి భంగం కలగకుండా ప్రజలతో మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని చెప్పారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ ఉద్యోగంతోనే ఆగిపోకుండా ఆసక్తి ఉన్నవారు మరింత మంచి ఉద్యోగాల కోసం ఉన్నత హోదా కోసం శ్రద్ధగా తమ విశ్రాంతి సమయాన్ని వాడుకొని చదువుకోవాలని మరింత మంచి ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరిడెంట్ శంకర్ లాల్, సిఐ రామ్ లాల్, నరసింహ, శివశంకర్, రాములు,

# క్రీడా పోటీలు ప్రారంభం

# పాఠశాలల ఆకస్మిక తనిఖీలు

**నారాయణపేట జిల్లా డిఈ ఓ గోవిందరాజు**



నారాయణపేట, డిసెంబర్ 2, ( నగర నిజం ):నారాయణపేట డిఈఓ శ్రీ గోవిందరాజులు జెడ్ పి హెచ్ ఎస్ మరికల్ పాఠశాలను సందర్శించి ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా క్రీడా పోటీలను ప్రారంభించడం జరిగింది. మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో రివ్యూ ని నిర్వహించి పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని తగు సూచనలు అందించారు. జడ్.పి.హెచ్.ఎస్ మరికల్ బాలికల ఉన్నత పాఠశాలను నారంపేట డిఈ వో గోవిందరాజులు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. అదేవిధంగా మధ్యాహ్నం భోజనం పథకాన్ని పరిశీలించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# కట్టుకున్న వాడిని కడతేర్చిన భార్య



మునిపల్లి, డిసెంబర్ 2 (నగర నిజం) భార్య భర్తల మధ్య కొట్టుకోవడం, తిట్టుకోవడం సహజంగానే జరుగుతాయి కానీ ఇటీవల కాలంలో శ్రుతిమించుతూ, ఒకరినొకరు హింసించడం, చంపుకోవడం వంటి తీవ్ర పరిమాణాలకు దారితీస్తున్నాయి. ఇలాంటి సంఘటనే మునిపల్లి మండలంలోని మక్తక్యాసారంలోని కట్టుకున్నోడిని కడతేర్చింది ఓ భార్య. మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ కథనం ప్రకారం... మక్త క్యాసారం గ్రామానికి చెందిన మంజుల హైదరాబాద్ కు చెందిన సంపత్ తో 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. గత కొన్నాళ్ల నుండి సంపత్ మంజుల మధ్య గొడవలు జరుగుతున్నట్లు మంజుల భర్తతో గొడవ పడి పుట్టింట్లోనే ఉంటుంది. తన భర్త సంపత్ అప్పుడప్పుడు భార్య వద్దకు వచ్చేవాడు. ఎప్పటిలాగే 10 రోజుల క్రితం సంపత్ అత్తారింటికి వచ్చి ఇక్కడ ఉండిపోయాడు. ఆదివారం రాత్రి భార్యాభర్తల గొడవ జరిగిన సందర్భంలో భార్య మంజుల భర్తను కర్రతో బలంగా కొట్టి ఇంట్లో నుంచి బయటకు తోసేయడంతో ఓ పదునైన బండపై పడిపోవడంతో అక్కడికి అక్కడే మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సీసీఐ కేంద్రాలలో వ్యాపారుల పత్తి కొనొద్దు



మునిపల్లి డిసెంబర్ 2 (నగర నిజం) : సీసీఐ కొనుగోళు కేంద్రాల్లో రైతుల పత్తి మాత్రమేకొనుగోళ్లు చేయాలని, వ్యాపారులు తీసుకొచ్చిన పత్తిని కొనుగోలు చేయొద్దని రాయికోడ్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మంతూరి సుధాకర్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన మునిపల్లి మండలంలోని జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐ కొనుగోళ్లను తనఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రైతులకు అందించేందుకు సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది పంట దిగుబడి వచ్చాక వర్షాలు కురవడంతో పత్తిలో తేమశాతం పెరిగిందని.. 12 కంటే అధికంగా తేమశాతం ఉన్నప్పటికీ రైతుల పత్తిని కొనుగోలు చేయాలని, తేమ శాతం పేరుతో ఇబ్బందులు తలెత్తకుండా నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకంగా ప్రక్రియ కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఏ సత్యనారాయణ, సీసీఐ ఇన్చార్జి వరుణ్ , మార్కెట్ కమిటీ సెక్రటరీ రవికుమార్ , ఏఈఓ నిఖిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# హిందుస్థాన్ కోకా కోలా బేవరే జస్ కంపెనీ ప్రారంభోత్సవ సందర్భంగా కలిసిన కార్యక్రమం

**డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డిని గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు**



ములుగు మండలం, డిసెంబర్, 2,(నగర నిజం): బంద తిమ్మాపూర్ గ్రామంలో హిందుస్థాన్ కోకా కోలా బేవరేజెస్ పరిశ్రమకు చెందిన అవిన్యా ఫ్యాక్టరీని ప్రారంభోత్సవం చేయడానికి విచ్చేసిన గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డికి స్వాగతం పలకడానికి డిసిసి అధ్యక్షులు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో పాల్గొన్న సందర్భంగా,ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, పంజాల రమేష్ గౌడ్, నాగరాజు, కన్న యాదవ్, బద్రి, టిల్లు, రఘుపతి, ఏఎంసి డైరెక్టర్ స్వామి తదితరులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధికి వ్యాక్సిన్.... 100% సక్సెస్




**నారాయణపేట, డిసెంబర్ 2, ( నగర నిజం ):లేనక పవీర్ బ్రాండ్ అనే డ్రగ్స్ తో ఏడాదికి రెండు టీకాలు వేయడం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ ను నివారించవచ్చని తేలింది. 5000 మంది మహిళలపై నివారించిన క్లినికల్ 100% ప్రభావవంతంగా పనిచేసినట్లు వెల్లడయింది. ఇది ఎయిడ్స్ వ్యాధి నివారణలో కీలక మలుపు అని గిల్లిగాడు కంపెనీ తెలిపింది.ఇప్పటికే అమెరికా, కెనడా, ఐరోపా దేశాలలో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉందని,120 పేద దేశాలలో తక్కువ ధరకు ఈ వ్యాక్సిన్ ను అందిస్తామని ప్రకటించింది.**

# మా నల్తూరు గ్రామంలో క్రషర్ పెట్టవద్దు

**నల్తూరు గ్రామ ప్రజలు సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా**
**క్రషర్స్ అనుమతులు నిరాకరిస్తూ గ్రామ ప్రజలు అందరూ ఏకగ్రీవ తీర్మానం**
**ధర్నా లో భారీగా కదిలి వచ్చిన నల్తూరు గ్రామ ప్రజలు**
**క్రషస్సు అనుమతులను వెంటనే నిలిపివేసి మా గ్రామస్తులను కాపాడాలి**
**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంబంధించిన అధికారులను డిమాండ్ చేసిన గ్రామ నాయకులు**




పటాన్చెరువు నియోజకవర్గం డిసెంబర్ 2 నగర నిజం ( ప్రతినిధి సాయిరాం )సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని జిన్నారం మండలం నల్తూరు గ్రామంలో గత మూడు రోజులుగా ఇటచితో క్రెసర్ కోసం పనులు కొనసాగిస్తున్నారు, ఈ విషయం తెలిసిన గ్రామ ప్రజలు హిటాచిలతో చేస్తున్న పనులను అపి క్రెసర్ యాజమాన్యం కి ప్రశ్నించి మా గ్రామంలో క్వారీ క్రషర్స్ ని ఏర్పాటు చేయవద్దని అనుమతులు రద్దు చేసుకోవాలని వారి క్రషర్స్ ద్వారా మా గ్రామం పలు రకాలుగా ఇబ్బందులకు గురవుతుందని క్వారీ ల ద్వారా గ్రామంలో దుమ్ము దూళితో అనారోగ్యాలతో పాలవుతారని వారి శబ్దాలతో ఇల్లు బీటలు వారిపై ప్రజలకు ఆటకు వస్తుందని, పంట పొలాలు నాశనం అవుతాయని ప్రజలకు అపాయం జరుగుతుందని గర్భిణీ స్త్రీలు సైతం ఇబ్బందులకు గురై పుట్టబోయే పిల్లలు ప్రాణాంతక రోగాలతో పుట్టే ప్రమాదం ఉంటుందని, అడవులకు నష్టం జరిగి ఆక్సిజన్ ఇచ్చే చెట్లు దుమ్ము ధూళి ద్వారా అడవులకు నష్టం జరుగుతుందని అడవిలో పక్షులు జంతువులు ప్రమాదానికి గురై నాశమైతాయని గ్రామంలో కుంటలు చెరువులు దుమ్ము ధూళితో కలుషితమై మా గ్రామ ప్రజలు కుంటలచెర్లపై చాపలు రొయ్యలు పెంపకం జరిపి జీవన స్థితిగతులను కొనసాగించే ఈ పేద ప్రజల జీవన స్థితి గతి అధ్వానంగా మారే ప్రమాదం ఉందని మా గ్రామం పూర్తిగా వల్లకాటిగా మారే ప్రమాదం ఉందని , ఇంతటి ప్రమాదానికి గురయ్యే పరిస్థితులను తెలిసినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు ఎట్లా అనుమతులు ఇస్తారని గ్రామ ప్రజల కంటే క్వారీ క్లస్టర్ ప్రాధాన్యమా , ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వాలు వల స్వార్థాల కోసం ప్రజల జీవితాలతో ఆడుకుంటారా ఈ క్వారీ క్రషస్సును వెంటనే అనుమతులను రద్దుచేసి ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే మా గ్రామాన్ని మా గ్రామ ప్రజల్ని కాపాడాలని ముక్తకంఠంతో నల్తూరు గ్రామ ప్రజాప్రతినిధులు యువజన నాయకులు మహిళా నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి ధర్నాను నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏవో కి మెమొరండం సమర్పించడం జరిగింది , ఈ సమస్య పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయకపోతే మా మా నల్తూరు గ్రామం తో పాటు జిన్నారం మండల వ్యాప్తంగా ప్రజలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు, ఏవైనా అవాంఛనీయ సంఘటన తలెత్తకుండా పూర్తి బాధ్యత తీసుకొని ప్రభుత్వం ద్వారా జిల్లా ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి సమస్య పరిష్కరించాలని మెమొరం ద్వారా తెలియజేస్తూ క్రషర్స్ యాజమాన్యం వెంటనే స్పందించి మా గ్రామాన్ని కాపాడే విధంగా వారి పనులను మానుకొని కోరడం జరిగింది, పోలీసు ఉన్నతాధికారులకు సంబంధిత శాఖ అధికారులకు మండల స్థాయి అధికారులకు మెమోరండం కూడా సమర్పించడం జరిగింది,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా ఉన్నత అధికారులు సంబంధిత శాఖల అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకొని క్రషర్స్ అనుమతులు రద్దు చేయాలని పెద్ద ఎత్తున గ్రామస్తులు ఆందోళన ద్వారా తెలియజేస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది లేనియెడల ఏవైనా అవాంఛనీయ సంఘటనలు తలెత్తితే పూర్తి బాధ్యత ప్రభుత్వమే బాధ్యత వహించి డిమాండ్ చేయడం జరిగింది, గ్రామస్తులు అందరూ గ్రామ సభ నిర్వహించి ఎటి పరిస్థితి లో మాగ్రామం లో క్రెసర్ పెటనియమని పెద్ద ఎత్తున నిరాకరిస్తూ ఈ కార్యక్రమం లో నల్తూరు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# సిసి కెమెరాల ఏర్పాటుతో చేసిన గుండాల సములైయ్య సత్కరించిన నందిగామ సీఐ ప్రసాద్



**షాద్ నగర్ ప్రతినిధి డిసెంబర్ 2 నగర నిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో సీసీ కెమెరాలకు సహకరించిన గుండాల సములైయ్యా ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు నందిగామ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్.. అభినందించారు.**

# డిసెంబర్ 4న చైతన్య స్ఫూర్తి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సి.ఎం. డా. కొణిజేటి రోశయ్య 3వ వర్ధంతి కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని వారికి ఘనంగా నివాళులర్పిందాం : ఎఫ్ఏఐ నేషనల్ ప్రెసిడెంట్ బెల్లి శ్రీధర్



**హైదరాబాద్ / నగరనిజం :** డిసెంబర్ 4న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ డాక్టర్ కొణిజేటి రోశయ్యగారి 3వ వర్ధంతి కార్యక్రమం హైదరాబాద్ హైటెక్స్లోని హాల్ నెంబర్ – 4లో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున్న డా౹౹ కొణిజేటి రోశయ్య మెమోరియల్ ఫోరం మరియు ఫెడరేషన్ ఆఫ్ అవోపాస్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఏఐ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని నేషనల్ ప్రెసిడెంట్ బెల్లి శ్రీధర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా౹౹ కొణిజేటి రోశయ్య విలువలను స్ఫూర్తిని , చైతన్యాన్ని గుర్తు చేసుకుంటూ అందరూ అదేవిధంగా ఎదగాలని కోరుకుంటూ ఈ 'చైతన్య స్ఫూర్తి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని చేయాలని తలపెట్టగానే డా౹౹ కొణిజేటి రోశయ్య మెమోరియల్ ఫోరం సభ్యులు సీల్వెల్ కార్పోరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ బండారు సుబ్బారావు, ఆర్.ఎస్. బ్రదర్స్ రిటైల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పొట్టి వెంకటేశ్వర్లు మరియు తదితర సభ్యులు ముందుకు వచ్చిన తరువాత ఫెడరేషన్ ఆఫ్ అవోపాస్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడానికి ముందుకు వచ్చామని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, గౌరవ అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, మాజీ రాజ్యసభ సభ్యులు టి.జి. వెంకటేష్, ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు టి.జి. భరత్, జీఎమ్ఆర్ గ్రూప్ చైర్మన్ గ్రంధి మల్లిఖార్జునరావు, ఆత్మీయ అతిథులుగా ఆర్యవైశ్య ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, మాజీ శాసనసభ్యులు, రెండు తెలుగు రాష్ట్రాల ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్లు, వివిధ ఆర్యవైశ్య సేవా సంస్థల నాయకులు, ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నారని అలాగే ఈ సందర్భంగా విద్యారంగం, సేవా రంగం, బిజినెస్ రంగంలో రాణించి ముందంజలో ఉన్నవారి ప్రతిభను గుర్తించి వారిని డాక్టర్ కొణిజేటి రోశయ్య స్ఫూర్తి అవార్డుతో సత్కరిస్తున్నామని, ఈ సందర్భంగా డా౹౹ కొణిజేటి రోశయ్య మెమోరియల్ ఫోరం తరుపున ఆర్థికంగా అవసరాలు ఉన్న వారిని గుర్తించి ఆర్థిక సహాయం, వేద పాఠశాల గురుకులానికి మరియు బ్లైండ్ స్కూల్కు ఆర్థిక సహాయం అందజేస్తున్నామని, ఈ కార్యక్రమంలోనే సుమారు 14 వందల మంది స్పెషాలిటీ వైశ్య వైద్యుల పేరు, చిరునామా, సంప్రదించాల్సిన నెంబర్ వారి పూర్తి వివరాలతో కూడిన క్యూఆర్కోడ్, వారి ఫోటోతో సహా ప్రింట్ చేయబడిన 'నేషనల్ వాసవి డాక్టర్స్ డైరెక్టరీ' అతిథుల చేతులమీదుగా ఈ సమావేశంలో విడుదల చేయడం జరుగుతుందని ఈ డైరెక్టరీలో 11 రాష్ట్రాలలో ఉన్న వైశ్య వైద్యుల వివరాలు అందుబాటులో ఉంచబడ్డాయని ఈ డైరెక్టరీ ప్రచురణకు ఫెడరేషన్ ఆఫ్ అవోపాస్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ బెల్లి శ్రీధర్, సెక్రటరీ జనరల్ కనమర్లపూడి కోటేశ్వరరావు, కమిటీ మెంబర్స్ రమేష్ కె.గ్రంధి, జి. నంబెర్ మల్లు, రాజేంద్రప్రసాద్, డి. నరేష్, డా౹౹ నాగనంధిని మరియు అన్ని రాష్ట్రాల నుండి కో–ఆర్డినేటర్స్ , డాక్టర్ కో–ఆర్డినేటర్స్ కొన్ని నెలలు శ్రమించి ఈ డైరెక్టరీని రూపొందించడం జరిగిందని, అత్యవసరమైన ఈ డైరెక్టరీని ఎఫ్ఏఐ అవోపావారు అన్ని వైశ్య సంస్థలకు, ట్రస్టులకు, దేవాలయాలకు, అన్నదాన సత్రాలకు, హాస్టల్స్కు, వైశ్య పత్రికల వారికి ఉచిత ఆవిష్కరించినరోజే అందజేయబడుతుందని. ప్రతి సంస్థ తరుపున వారి అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారులు డిసెంబర్ 4న జరిగే కార్యక్రమంలో పాల్గొని ఈ డైరెక్టరీని తీసుకొని వారి సంస్థలో ఉంచి, సమాజంలోని అందరి సభ్యులకు ఈ డాక్టర్సను వివరాలు అందుబాటులో ఉంచగలరని, డిసెంబర్ 4 నాడు ఈ డైరెక్టరీని అన్ని వైశ్య సంస్థలకు ఎఫ్ఏఐ– అవోపా ద్వారా ఉచితంగా ఇవ్వబడుతుంది. వెలకట్టలేనిది ఈ డాక్టర్స్ డైరెక్టరీ అని, వెలకట్టాలంటే అది రూ౹౹ 1200/– పైనే ఉంటుందని, కనిపించే దైవం వైద్యుడని ఎవరైన ఈ డైరెక్టరీ పొందాలనుకునేవారు గోగుల్ ఫామ్లో వారి వివరాలు పొందబర్చగలరని దీనికి సంబంధించిన వివరాలు ఈ క్రింది వెబ్సైట్లో పొందుపర్చామని ఫెడరేషన్ ఆఫ్ అవోపాస్ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ బెల్లి శ్రీధర్ తెలియజేశారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE